క్లుప్తంగా

విధుల్లో చేరిన ఎఫ్ఆర్ఓ



రేగాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేష్

అశ్వాపురం: అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ అధికారిగా సిద్దబోయిన రమేష్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మంచిర్యాల ఎఫ్ఆర్ఓగా ఉన్న రమేష్‌ను అశ్వాపురం ఎఫ్ఆర్ఓగా ఇటీవల బదిలీ అవ్వగా ఇన్‌చార్జ్ ఎఫ్ఆర్ఓ ద్వాలియా నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సెక్షన్, బీట్ ఆఫీసర్లు, సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం మణుగూరులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రేగా కాంతారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నేడు ఈటల పర్యటన

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో శనివారం ఎమ్మెల్యే, బీజేపీ ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పర్యటించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు జరిగే సమావేశంలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

మణుగూరు టౌన్/ మణుగూరురూరల్: ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శనివారం పినపాక నియోజకవర్గం మణుగూరులో పర్యటించనున్నారని పార్టీ పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి రమేశ్ తెలిపారు. తొలుత సురక్షా బస్టాండ్ నుంచి నిర్వహించే ర్యాలీలో పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని సమితిసింగారం పంచాయతీ అశోక్‌నగర్‌లోని గిరిజన భవన్‌లో నిర్వహించే సమావేశంలో పినపాక నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారని పేర్కొన్నారు.

ఓపెన్ జిమ్‌కు రూ.5 లక్షలు మంజూరు

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కార్మికులు నివసించే కాలనీకి సమీపంలోని అంబేడ్కర్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు రూ.5 లక్షలు మంజూరయ్యాయని టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు శుక్రవారం తెలిపారు. కార్మిక కుటుంబాల సౌకర్యార్థం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని జీఎం దుర్గం రాంచందర్‌ను కోరగా, నిధులు మంజూరు చేశారన్నారు. పీవీకాలనీలోని సీఈఆర్ క్లబ్‌లో అధునాతన పరికరాలతో జిమ్ ఏర్పాటుకు రూ.12 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. వాటిని కార్మికులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణిస్తూ సింగరేణి వ్యాప్తంగా మణుగూరును ముందు వరుసలో ఉంచాలని కోరారు.

ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి

గుండాల: తెలంగాణ రాష్ట్రంలోని ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని, పోడు భూముల పట్టాలు ఆదివాసీలకు మాత్రమే ఇవ్వాలని తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొడెం వెంకటేశ్వర్లు, ముక్తి రాజులు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ ధర్నా కేంద్రం వద్ద ఆధార్ సొసైటీ, ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనకు జీవో నంబర్ 3 ను ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటి రామారావు, సుంచు బుచ్చయ్య, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం ఆర్టీసీ డిపో ఎదుట తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ... ఆర్టీసీ కార్మికుల విలీనం కంటే ముందే పరిష్కరించాల్సిన సమస్యలపై ఈ నెల 26న హైదరాబాద్ ఇందిరా పార్క్‌లో నిర్వహించే మహాధర్నాకు డ్యూటీ లేని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

దుమ్ముగూడెం : మండలంలోని పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలో గల కొండవాయి గ్రామంలో డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకట నరసమ్మ, హెచ్ఏ నాగేశ్వరరావు, ఏఎన్ఎం సావిత్రి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల వైద్యాధికారి సంకీర్తన ఆదేశాల మేరకు మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఎస్టీ కాలనీలో సీనియర్ ఏఎన్ఎం లలితకుమారి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. సీహెచ్ఓ కాంతమ్మ, శకుంతల, దేవి, నాగమణి, ఆశ వర్కర్లు కృష్ణవేణి, పూర్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ యాతన..?

గోతులమయంగా అచ్చితాపురం రహదారి

- కల్వర్టుకు భారీ గొయ్యి
- అవస్థ పడుతున్నా పట్టించుకోని వైనం



అదుపుతప్పి కింద పడిన వ్యక్తి(ఫైల్)



కల్వర్టుపై ఏర్పడిన పెద్ద గొయ్యి

దుమ్ముగూడెం: ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రాలకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలుగజేస్తోందని పాలకులు ఓ పక్క ప్రకటనలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం అందుకు విరుద్ధంగా ఉంటున్నాయి. మండలంలోని లక్ష్మీనగరం గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న అచ్చితాపురం గ్రామానికి వెళ్లే రహదారి గోతులమయంగా మారి కంకర మొత్తం బయటకు లేచి నడవటానికి ఇబ్బందిగా మారింది. ఆ రహదారిలో ఉన్న కల్వర్ట్‌కు భారీ గొయ్యి పడి నడిచేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మీనగరం నుండి అచ్చితాపురం గ్రామానికి వెళ్లాలంటే నరకయాతనే. ఎక్కడ గోతి ఉందో తెలియదు, ఎక్కడ కాలు వేస్తే ఏమవుతుందో తెలియక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులకు, అధికారులకు ప్రజలు విన్నవించిన పట్టించుకునే నాథుడే కరవయ్యాడు.

గుంతలుపడి బురదమయంగా మారి..

అచ్చితాపురం గ్రామానికి వెళ్లే రహదారి గతంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నాయి. రోడ్డుపై ఉన్న మట్టి పూర్తిగా కొట్టుకుపోయి పెద్ద రాళ్లు బయటకు దర్శనం ఇస్తూ పెద్ద గోతులు ఏర్పడి నీరు నిల్వ ఉండి నడకకు కూడా నరకయాతనగా మారింది. రోడ్డుపై తేలిన పెద్దపెద్ద రాళ్ల వలన ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అనే భయంతో ప్రజలు అచితూచి వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల పాత సామాన్లు కొనుగోలు చేసే వ్యక్తి ఆ రహదారిలో ప్రయాణిస్తూ ప్రమాదానికి గురై చిన్న గాయాలతో బయటపడ్డాడు.

బీటీ రోడ్డు వేస్తేనే కష్టాలకు చెక్



అచ్చితాపురం గ్రామానికి వెళ్లే రహదారిని బీటీ రహదారిగా నిర్మిస్తే గిరిజనుల బాధలు తీరుతాయి. ఈ దారిలో నడక కూడ ఇబ్బందిగా ఉంది ఇక బైకులు కూడా సరిగా నడవలేని పరిస్థితి ఉంది. వానాకాలం వస్తే తీవ్ర ఇబ్బందులను గ్రామస్తులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రహదారిని ఏర్పాటు చేయాలి.

– సొందె మల్లూరు, ఏఎస్పీ డివిజన్ అధ్యక్షుడు

బీఆర్ఎస్ విజయానికి పాటుపడాలి



మాట్లాడుతున్న విప్ రేగా కాంతారావు

మణుగూరు రూరల్ : బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేందుకు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పాడుపడాలని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పిలుపునిచ్చారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ బూత్ సమన్వయకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తొమ్మిదిన్నర ఏళ్లుగా ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారన్నారు. అనంతరం మండలంలోని పీవీకాలనీ(హాస్పిటల్ కాలనీ)లో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో విప్ రేగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ పోశం నర్సింహరావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, నాయకులు బొలిశెట్టి నవీన్, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఎడ్ల శ్రీనివాస్, యూసఫ్ షరీఫ్, నూకారపు రమేష్, అప్పారావు, టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రావు, నాయకులు వట్టం రాంబాబు, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, కీసర శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మెచ్చా పర్యటన..



ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట: మండలంలో ఎమ్మెల్యే మెచ్చానాగేశ్వరరావు శుక్రవారం బైక్‌పై తిరుగుతూ పర్యటించారు. ఈ సందర్భంగా నాయుడుపేట గణేష్ మండపం వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాలి



అశ్వారావుపేటరూరల్: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీరామ్మూర్తి

అశ్వారావుపేటరూరల్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ జోనల్ స్థాయి క్రీడా పోటీలను శుక్రవారం నుంచి ప్రారంభం అవ్వగా స్థానిక వ్యవసాయ కళాశాల క్రీడా మైదానంలో ముందుగా జాతీయ పతాకాన్ని ఎగుర వేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎంఈవో కె.లక్ష్మీ, కళాశాల ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ ఐవీ శ్రీనివాసరెడ్డి, హెచ్ఎం వెంకయ్య, జోనల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సృజన, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక ధృడత్వం..



మణుగూరు టౌన్: క్రీడలను ప్రారంభిస్తున్న ఏరియా అధికారులు

మణుగూరు టౌన్: సింగరేణి సంస్థ ఉద్యోగులు బొగ్గు వెలికితీయడంతో పాటు క్రీడల్లో పాల్గొనడం ప్రశంసనీయమని, శారీరక ధృడత్వానికి దోహదపడతాయని ఎస్ఓటూ జీఎం వీసం కృష్ణయ్య అన్నారు. శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో డబ్ల్యూపీఎస్ అండ్ జీపీ 2023–24 వార్షికోత్సవం సందర్భంగా భద్రాద్రి స్టేడియంలో క్రీడలను ప్రారంభించారు. డీజీఎం(పర్సనల్), డబ్ల్యూపీఎస్ అండ్ జీపీ కో–ఆర్డినేటర్ సలగల రమేశ్ మాట్లాడుతూ.. ఆటలపై దృష్టి సారించి ఏరియా కీర్తిని చాటడం ఏంతో గర్వించదగిన విషయమన్నారు. నాయకులు వీ.ప్రభాకర్‌రావు, ఏఐటీయూసీ ఈశ్వర్, హెచ్ఎంఎస్ నరేశ్, సీఐటీయూ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ జాన్, బీఎంఎస్ కిషన్, అధికారులు వీరభద్రుడు, మదార్ సాహెబ్, జాన్‌వెస్లీ తదితరులు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు



ఇస్త్రీ చేస్తున్న తాటి వెంకటేశ్వర్లు

అన్నపురెడ్డిపల్లి: రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుపొంది అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. మండలంలో శుక్రవారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ అభయహస్తం , గ్యారంటీ కార్డుల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీయే ఆరు గ్యారంటీ హామీలను ప్రకటించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు హామీలను నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి రవి, బాణోత్ భీముడు, దోసపాటి రాంబాబు, చల్లా రమేష్, కృష్ణ , సుభాని పాల్గొన్నారు.

స్థాయికి మించి వైద్యం చేయొద్దు



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

గుండాల: గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, పరిమితికి మించి వైద్యం చేయొద్దని ప్రభుత్వ వైద్యాధికారి మనీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎలీసా టెస్టు ద్వారా మాత్రమే డెంగ్యూ జ్వరాన్ని నిర్ధారించవచ్చన్నారు. ల్యాబ్ నిర్వాహకులు జ్వరం లక్షణాలున్న కేసులను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో సీహెచ్ఓ శ్రీహరి, ఎంటీఎస్ సత్యం, గ్రామీణ వైద్యుల మండలాధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కార్యదర్శి కోడూరి భాస్కర్, రాము, సత్యం, మహిమూద్, రాంబాబు, వంశి, నిర్మల, వెంకటేశ్వర్లు, రషీద్ నవీన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

భద్రాచలంటౌన్: ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు కర్తవ్యంగా పాటించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనాలు నడిపేవారు తప్పక డ్రైవింగ్ లైసెన్స్ ఉండడంతో పాటు హెల్మెంట్ ధరించాలని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలను నడిపి వారితో పాటు అమాయకులను బలి చేస్తున్నారన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై పోలీస్ చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రిన్సిపాల్ కృష్ణవేణి సిబ్బంది పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

చర్ల రూరల్: అవయవదానంపై మండలంలోని విజయకాలనీలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కొయ్యూరు వైద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ.. అవయవదానం చేయడానికి అందరూ ముందుకు రావాలన్నారు. హెల్త్‌సూపర్‌వైజర్ ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ శిరీష, రమ్య, ఆశ కార్యకర్త ఉషారాణి పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలకు విద్యార్థిని ఎంపిక



తాటి లేవియా

గుండాల: పలు క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన గిరిజన విద్యార్థిని కరీంనగర్ రీజినల్ క్రీడా పాఠశాలకు ఎంపికైంది. ఆళ్లపల్లి మండలం తునికిబండల ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థిని తాటి లేవియా ఇటీవల జరిగిన పలు క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబర్చి కరీంనగర్ రీజినల్ క్రీడా పాఠశాలకు ఎంపికైంది. ఈ మేరకు విదార్థినిని హెచ్ఎం ఇస్లావత్ నరేష్, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

పార్టీ మూలాలు తెలుసుకోవాలి

దుమ్ముగూడెం : కాంగ్రెస్ పార్టీ నుంచి మండలంలో సర్పంచులు, ఎంపీటీసీలను 2001 నుంచే గెలిపించుకున్నఘనత మండల నాయకులదని, మండలంలో పార్టీ మూలాలు తెలుసుకోకుండా మాట్లాడటం అవివేకమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం పార్టీ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. పార్టీ నుండి కోవర్టులను, గిరిజనులు మోసం చేసే వ్యక్తులను సస్పెండ్ చేయడంతో పార్టీకి ఏ విధమైన నష్టం లేదన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు కంగాల వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కోడి చంటి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్సా రాఘవ, కుర్సం మారయ్య, పాయం శేఖర్, సోడి రామ చిట్టి, పాయం తిరుపతిరావు, కుర్స లక్ష్మణ్, సోంది తిరుపతిరావు, మడకం సాయి, అపక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతి



హరీష్‌రావుకు సమస్యలు తెలుపుతున్న చంద్రకాంత్

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని టీం సజీవ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, గిరిజన సంఘం నాయకుడు చంద్రకాంత్ నాయక్ శుక్రవారం మంత్రి హరీష్ రావును ఆయన స్వగృహంలో కలిసి వినతి పత్రం అందజేశాడు. ఈ మేరకు కరకట్ట నిర్మాణం, రామాలయ అభివృద్ధి, పశు వైద్యశాలలో శాశ్వత వైద్యుడి నియామకం, డంపింగ్ యార్డ్ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.. పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు చంద్రకాంత్ నాయక్ తెలిపారు.

ఆర్ఎంపీపై చర్య తీసుకోవాలి

గుండాల: ఆళ్లపల్లి మండలంలో ఓ పత్రికా రిపోర్టర్‌పై ఆర్ఎంపీ అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ అతనిపై తగు చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి షఫీ, ఇల్లెందు డివిజన్ అధ్యక్షుడు గుర్రం రాజేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. యూనియన్ సభ్యులు ఇల్లందుల నాగేశ్వరావు, రమేష్ , చందా నర్సింహరావు, ఎల్. వెంకన్న, చిరంజీవి, తావిడిశెట్టి నాగరాజు, యాకూబ్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల ప్రదర్శన

ములకలపల్లి: మాజీ సీఎం చంద్రబాబు నాయుడి అరెస్ట్‌కు నిరసనగా శుక్రవారం ములకలపల్లిలో టీడీపీ నాయకులు ప్రదర్శన చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కట్రం స్వామి, జెడ్పీటీసీ సున్నం నాగమణి, ఎంపీటీసీ తాటి తులసి, టీడీపీ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తేళ్ల చెన్నయ్య, తాండ్ర ప్రభాకర్ రావు, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు బీబినేని వీరభద్రం , శనగపాటి అంజి, నాయకులు పాల్గొన్నారు.

ఆటోల్లో సౌండ్ సిస్టం పెడితే కేసులు

బూర్గంపాడు: ప్యాసింజర్ ఆటోల్లో సౌండ్ సిస్టంలు పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే కేసులు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలో ఆటోలను ఆయన తనిఖీ చేసి సౌండ్ సిస్టం ఉన్న ఆటోల్లో నుంచి వాటిని తొలగించాలని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా ఆటోలను నడిపిన కేసులు తప్పవన్నారు.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

ములకలపల్లి: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణా మధ్యాహ్న కార్మికుల సంఘం మండల కార్యదర్శి బుగ్గా వెంకటనర్సమ్మ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీలో సమ్మెనోటీసు అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 28 నుంచి నిరవధిక సమ్మె చేపడతామన్నారు. అంజమ్మ, భూక్యా శాంతి, ముదిగొండ అనసూర్య, సీత పాల్గొన్నారు.

నీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన



నిరసన తెలుపుతున్న కాలనీ వాసులు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ, ఎల్బీజీ నగర్, ఆదర్శనగర్ కాలనీల వాసులు సీపీఎం ఆధ్వర్యంలో నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఖాళీ బిందెలతో గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం కాలనీలలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ పంచాయతీ ఈఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ... ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోటార్లను ఏర్పాటు చేసి కాలనీల ప్రజల నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, సత్య, సౌభాగ్యం, అనంతలక్ష్మి, కృష్ణవేణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

వసతుల కల్పనకు చేయూత



ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

బూర్గంపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం చేయూతనందిస్తుందని క్లబ్ అధ్యక్షుడు ఎ.వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని టేకులచెరువు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం చేసేందుకు స్టీల్ ప్లేట్లు, గ్లాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బిల్లిపెల్లి రంగారెడ్డి, కోన జయరాజు, పంజా సునీల్‌కాంత్, హెచ్ఎం మాధవి, గంధం సునీత, వరప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ

చర్ల రూరల్: సమీకృత మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం రాయితీపై ఉచిత చేప పిల్లల పంపిణీని శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని చెరువులలో చేప పిల్లలను పెంచేందుకు చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.కోదండరామయ్య, ఎంపీఓ రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చేప పిల్లలను పంపిణీ చేస్తున్న దృశ్యం

గణపతి మండపాల్లో పూజలు



బూర్గంపాడు: తాళ్లగొమ్మూరు మండపంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

బూర్గంపాడు: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గణపతి మండపాలలో కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో కుంకుమ పూజలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదాలను వితరణ చేశారు.

అన్నదానం..

అశ్వాపురం: మండల కేంద్రంలో ట్రాలీ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీపీ ముత్తినేని సుజాత, ఎస్సై సురేష్ ప్రారంభించారు. ట్రాలీ యూనియన్ బాధ్యులు, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు టౌన్/ మణుగూరురూరల్: మణుగూరు మున్సిపాలిటీ, మండల పరిధిలోని గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటించి బాధితులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. పలుచోట్ల ఏర్పాటుచేసిన గణేష్ మండపాల్లో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలకు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ కేవీ రావు, ఉపసర్పంచులు కనకయ్య, తరుణ్‌రెడ్డి, నాయకులు టీవీ సుబ్బారెడ్డి, పాతూరి వెంకన్న, మాదాడి రాజేశ్, చింతల కృష్ణ, పాల్వంచ రాములు, మధుకుమార్, నగేశ్, మహేశ్, సమితిసింగారం సర్పంచ్ బచ్చల భారతి, ఉపసర్పంచులు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, తరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.